# సింగిల్ పేజీ కథలు

## అనగా అనగా ఒక చేప

అనగా అనగా ఒక చేప. ఆ చేపకి ఏడు పిల్లలు. ఆ ఏడు చేపపిల్లలూ వేటకి వెళ్ళి ఏడుగురు రాకుమారుల్ని పట్టి తెచ్చాయి. అప్పుడు ఆ ఏడుగురు రాకుమారుల్ని పండేసాయి. వాళ్ళలో ఒక రాకుమారుడు పండలేదు. అంటే, పండితుడు కాలేదన్నమాట!

''రాకుమారా! రాకుమారా! నువ్వెందుకు పండలేదు'' అని అడిగింది చేప.

''గురువుగారు చదువు చెప్పలేదు'' అన్నాడు రాకుమారుడు.

''గురువుగారూ! గురువుగారూ! ఎందుకు చదువు చెప్పలేదు'' అని అడిగింది చేప.

''స్కూలు మేనేజరు జీతం ఇవ్వలేదు'' అన్నాడు గురువుగారు.

''మేనేజరుగారూ! మేనేజరుగారూ! గురువుగారికి జీతం ఎందుకివ్వలేదు?'' అని అడిగింది చేప.

''బ్యాంకు వాళ్ళు డబ్బులు లేవన్నారు!'' అన్నాడు మేనేజరు.

''బ్యాంకు వాళ్ళూ! బ్యాంకువాళ్ళూ! డబ్బులెందుకు లేవు?'' అని అడిగింది చేప.

''వ్యాపారి బ్యాంకులో డబ్బు వేయలేదు'' అన్నారు బ్యాంకువాళ్ళు.

''వ్యాపారీ! వ్యాపారీ! బ్యాంకులో ఎందుకు డబ్బు వేయలేదు?'' అని అడిగింది చేప.

''పారిశ్రామికుడు సరుకులు తయారుచేయలేదు'' అన్నాడు వ్యాపారి.

''పారిశ్రామికా! పారిశ్రామికా! సరుకులెందుకు తయారుచేయలేదు?'' అని అడిగింది చేప.

''మంత్రిగారు లైసెన్సు ఇవ్వలేదు'' అన్నాడు పారిశ్రామికుడు.

''మంత్రిగారు! మంత్రిగారు లైసెన్సు ఎందుకివ్వలేదు'' అని అడిగింది చేప.

''శంఖుస్థాపన చేయటానికి వచ్చాను. ఇంకా రాయి రాలేదు'' అన్నాడు మంత్రిగారు.

''రాయీ! రాయీ! నువ్వెందుకు రాలేదు?'' అని



అడిగింది చేప.

''పాతమంత్రిగారు లోతుగా పాతేసారు. కూలివాడింకా పైకి పీకలేదు'' అంది రాయి.

''కూలివాడా! కూలివాడా! రాతినింకా పీకలేదేమిరా?'' అని అడిగింది చేప.

''కంట్రాక్టరు కూలి డబ్బులివ్వలేదు'' అన్నాడు కూలివాడు.

''కంట్రాక్టరూ! కంట్రాక్టరూ! కూలి డబ్బులెందుకివ్వలేదయ్యా!'' అనడిగింది చేప.

''ఇంజనీరు బిల్లు పాసు చెయ్యలేదు'' అన్నాడు కంట్రాక్టరు.

''ఇంజినీరూ! ఇంజినీరూ! బిల్లెందుకు పాసు చేయలేదు?'' అని అడిగింది చేప.

''గవర్నమెంటు ఫండ్సు సాంక్షను చేయలేదు'' అన్నాడు ఇంజినీరు.

''గవర్నమెంటు! గవర్నమెంటు! ఫండ్సు ఎందుకు సాంక్షను చేయలేదు?'' అని అడిగింది చేప.

''షావుకారు పన్నుకట్టలేదు'' అంది గవర్నమెంటు.

''షావుకారూ! షావుకారూ! పన్నెందుకు కట్టలేదు?'' అని అడిగింది చేప.

''రైతు పంటనమ్మలేదు'' అన్నాడు షావుకారు.

''రైతన్నా! రైతన్నా! పంటనమ్మావుకాదేమి?'' అని అడిగింది చేప.

''మరి పంట పండలేదే పెద్దచేపా'' అన్నాడు రైతు.

''పంటమ్మా! పంటమ్మా పండావు కాదేమమ్మా?'' అని అడిగింది చేప.

''నేనేం చేయను. వర్షం కురవలేదు'' అంది పంట.

''వర్షమా! వర్షమా! నువ్వెందుకు కురవలేదు?'' అని అడిగింది చేప.

''కప్ప బెకబెకమనలేదు'' అంది వర్షం.

''కప్పా! కప్పా! గొప్ప కాకపోతే నువ్వెందుకు బెకబెకమనలేదు?'' అని నిలదీసి అడిగింది చేప.

''మీ చిన్న చేప నన్ను వేవే అని వెక్కిరిస్తే నేనెందుకు బెకబెకమంటాను?'' అని మూతి ముడిచింది కప్ప.

కథ కంచికి మనమింటికి!

–తటవర్తి రామచంద్రరావు,
కె-బ్లాక్, 31-డి,
సాకేత్, న్యూఢిల్లీ-110 017.

## మూడో ఇల్లు

చేస్తున్న పని ఆపి మేనేజర్ మేనేజర్ రూమ్‌వైపు వెళ్ళాడు రాజేంద్ర.

ఫైలు చూస్తున్న మేనేజర్ ''మే ఐ కమిన్ సర్'' అన్న రాజేంద్ర గొంతు విని తలెత్తి ''రావోయ్ రాజేంద్రా! టేక్ యువర్ సీట్!'' అన్నారు.

''థాంక్యూ సర్'' అంటూ కుర్చీలో కూర్చున్నాడు.

''ఆ...రాజేంద్రా! నువ్వు హౌస్ లోన్ కోసం పెట్టిన అప్లికేషన్ ఇప్పుడే చూసాను. అవునూ. నువ్వు ఇప్పుడు వుంటున్నది సొంత ఇంట్లోనే అనుకుంటాను. మరి ఇప్పుడు హౌస్‌లోన్ ఏంటి? మరో ఇల్లు కడతావా?'' ...గారు మేనేజర్.

''అవును ...ర్. అది మా నాన్నగారు కట్టించి ఇచ్చి... మన స్టాఫ్ అంతా కల్సి తీసుకున్న ప్ల... వున్నాయి కదా సార్. అక్కడ నా ప్లా...లో ఇల్లు కడదామని లోన్‌కి అప్లై చేసాను. ...కు ఇద్దరు అబ్బాయిలు కదా సర్. ఈ ...ల్లు కూడా కట్టిస్తే ఇద్దరికీ చెరొకటి వుం...ందని...'' మేనేజర్‌తో చెప్పాడు రాజే...ద్ర.

''మంచి ...లివైనవాడివే. సర్వీస్‌లో వుండగానే ఇద్దరు పిల్లలకి ఇళ్ళు సిద్ధం చేస్తున్నావు. సరే వీలైనంత త్వరలో నీ లోన్ శాంక్షన్ అయేటట్లు చూస్తాను'' రాజేంద్రతో చెప్పారు మేనేజర్.

నెలరోజుల తర్వాత మేనేజర్ రాజేంద్రని పిలిచి ''నీ లోన్ శాంక్షన్ అయిందోయ్. వారంరోజుల్లో చెక్ నీ చేతికొస్తుంది. ఇంక ఇంటి పని మొదలుపెట్టవచ్చు'' చెప్పారు మేనేజర్.

ఇంటికి వెళ్ళి ''లక్ష్మీ! లక్ష్మీ!'' అని పిలిచాడు భార్యని.

''ఏంటండీ! ఎందుకలా గట్టిగా పిలుస్తున్నారు? ఏం జరిగింది?''

''మనం కొత్తగా కట్టబోయే ఇంటికి లోన్ శాంక్షన్ అయిందోయ్'' ఆనందంగా చెప్పాడు రాజేంద్ర. అప్పట్నుంచి భార్యాభర్తలిద్దరూ రోజూ వాళ్ళు కట్టబోయే కొత్త ఇంటి గురించే మాట్లాడుకోసాగారు. ఎక్కడెక్కడ ఏమేమి పెట్టాలి, ఎలివేషన్ ఎలా వుండాలి? ఫ్లోరింగ్ ఏది వేయించుకోవాలి అంటూ.

రాజేంద్ర వాళ్ళ నాన్నగారు రెవిన్యూ శాఖలో పనిచేసి రిటైర్ అయ్యారు. అతనికి ఇద్దరు కుమారులు. పెద్దకొడుకు రాజేంద్ర, చిన్నకొడుకు సురేంద్ర. కొడుకులిద్దరివీ గవర్నమెంట్సు జాబ్సే. రాజేంద్ర తండ్రి రిటైర్ అయ్యాక వచ్చిన డబ్బుతో రెండు పోర్షన్స్ కట్టి ఇద్దరి పేరా చెరో ఇల్లు